Vol/సంపుటి: 1 | No./సంచిక: 316 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in గురువారం, 15 జూన్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# ఏపీలో అరాచక పాలన

## జనసేన అధ్యక్షుడు పవన్

ప్రజాబలంలోనే అసెంబ్లీకి.. మొదలైన వారాహి యాత్ర



2 లో..



# హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి వైద్యం

## నిమ్స్‌లో కొత్త బ్లాక్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్

పుట్టే బిడ్డలు ఒడ్డూ పొడుగు
పెరగాలి అంటే గర్భంలో ఎదిగే కాలంలో
ఆటంకం ఉండకూడదు

వారి ఆరోగ్యం కోసమే
న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

ప్రభుత్వాసుపత్రుల్లో పెరిగిన ప్రసవాలు

తెలంగాణలో వైద్యశాఖ
బలోపేతం: కేసీఆర్

హైదరాబాద్,జూన్14 (యదార్థవాది) దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ లాంఛనంగా ప్రారంభించారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ లబ్ధిదారులు పార్వతి,పర్వీనమ్మ, శిరీషమ్మ, తేజశ్విని, సుజాతమ్మ, రేణుకమ్మలకు న్యూట్రిషన్ కిట్లను సిఎం కేసిఆర్ స్వయంగా అందచేశారు. పుట్టే బిడ్డలు ఒడ్డూ పొడుగు బాగుండాలంటే వాళ్ళు గర్భంలో ఎదిగే కాలంలో ఎలాంటి ఆటంకం ఉండకూడదు. ఒకసారి స్టంటింగ్ సమస్య ఏర్పడితే, మళ్ళీ ఎదుగుదల చూడాలంటే వంద సంవత్సరాల కాలం పడుతుంది. చాలా మందికి ఈ విషయం తెలియదు. పెరుగుదలలో సమస్య రాకుండా ఉండాలంటే ముందస్తుగా చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమస్యను అధిగమిం చేందుకు పంచబడుతున్నవే న్యూట్రిషన్ కిట్లు. వీటి పరమార్థం ఇదే అని వివరించారు. గతంలో పేద గర్భిణులు ప్రసవానికి ప్రైవేట్ ఆసుపత్రికి పోయేది. ప్రభుత్వం తెచ్చిన కేసీఆర్ కిట్ల ద్వారా వారికి నగదు సాయంతో పాటు, ప్రసవానంతరం ఇచ్చి కిట్లతో నేడు ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి. గతంలో హాస్పటల్స్ లో 30 శాతం ప్రసవాలు జరిగితే, నేడు 70 శాతం ప్రసవాలు హాస్పటల్స్‌లోనే జరుగుతున్నాయి. దానివల్ల మహిళల ఆరోగ్యం బాగుంటున్నది. అనవసరమైన అబార్షన్లు, దుర్మార్గపూరిత చర్యలు కూడా ఉండటం లేదు. సమాజాన్ని కాపాడుకోగలుగుతున్నాం. మాతా మరణాలు, శిశు మరణాలు చాలా తగ్గాయని కెసిఆర్ అన్నారు. నిమ్స్‌లో కొత్త బ్లాక్ శంకుస్థాపన సందర్భంగా కిట్స్ పంపిణీ చేశారు. ఈ మిగతా 2లో..

# సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష

## అధికారులతో సీఎం జగన్ సమీక్ష



**అమరావతి,జూన్14(యదార్థవాది)** ఏపీ ప్రభుత్వం జగనన్న సురక్షా పేరుతో నెల రోజుల పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఓ విస్తృతమైన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకుంది. స్పందన కార్యక్రమంపై అధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్నకు చెబుదాం వచ్చే వినతుల పరిష్కారంలో క్వాలిటీ అన్నది చాలా ముఖ్యమని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుతున్నామని.. గ్రీవెన్స్‌ను రిజెక్ట్ చేస్తే? సంబంధిత ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి, ఎందుకు రిజెక్షన్‌కు గురైందో వారికి వివరించాలని సీఎం జగన్ ఆదేశించారు. పరిశీలించని గ్రీవెన్సెస్ ఏమైనా ఉంటే, 24గంటల్లోగా వాటిని పరిష్కరించాలన్నారు. ఇందుకోసం ఈనెల 23 నుంచి జులై 23 వరకూ జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా జగనన్న సురక్షా కార్యక్రమం ఉంటుందని, ఏదైనా పత్రాలకు సంబంధించి, సర్టిఫికెట్లకు సంబంధించి, అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా లేవా అన్నదానిపై ఈ కార్యక్రమంలో జల్లెడపడతారన్నారు. డాక్యుమెంటేషన్, సర్టిఫికెట్లు, ప్రభుత్వ పతకాలు, అర్హతలు తదితర వాటికి సంబంధించి మండలాధికారులు క్యాంపులు నిర్వహిస్తారని, సమస్యలు ఉన్నవారిని సచివాలయాల వద్దకు తీసుకువచ్చి వారి కావాల్సిన సర్టిఫికెట్లు డాక్యుమెంట్లు అన్నీ కూడా అందిస్తారని సీఎం జగన్ తెలిపారు. జగనన్న సురక్షలో వివిధ పథకాల కింద అర్హులుగా గుర్తించనవారికి మిగతా 2లో..



# న్యాయం అడిగిన రైతులకు సంకెళ్లు తప్పవా?

## సీఎం కేసీఆర్‌పై షర్మిల విమర్శలు

**హైదరాబాద్ జూన్ 14 (యదార్థవాది)** ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ మార్పుపై ఆందోళన చేసిన యాదాద్రి జిల్లా రాయగిరి రైతులను పోలీసులు సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకు రావడంపై వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దొర పాలనలో న్యాయమడిగిన అన్నదాతకు తప్పని సంకెళ్లు అంటూ విరుచుకు పడ్డారు. ఆప్ కి బార్ కిసాన్ సర్కార్ అంటే ఇదేనా దొరగారు, అంటూ ప్రశ్నించారు.నమ్ముకున్న భూమిని ఇచ్చేది లేదంటే బేడీలు వేయడమా మీరిచ్చే భరోసా అని వైఎస్సార్టీపీ అధినేత్రి మిగతా 2లో..



# అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

**తిరుపతి జూన్ 14(యదార్థవాది)** అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేసి వారి నుండి 20 లక్షల రూపాయలు విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు అనకాపల్లి నుండి కేరళ రాష్ట్రానికి దొడ్డి దారుల్లో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో తమ సిబ్బంది పగడబందిగా పట్టుకున్నారని తెలిపారు. నిందితులు ముగ్గురిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేసి తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. వీరి ముగ్గురితోపాటు వెనక ఉన్న వ్యూహకర్తలను తొందర్లో పట్టుకొని గంజాయి రహిత రాష్ట్రముగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వెంకటగిరి ఏర్పేడు నందు 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు వాహనాలను తనిఖీ చేస్తుండగా మహేంద్ర వాహనములో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసు సిబ్బంది తనిఖీ చేసి పట్టుకున్నారని వివరించారు. పట్టుబడిన ముగ్గురుపై సిఆర్ నెంబర్ 111/2023u/S20(b)(ii)(c)of ndps యాక్ట్ నమోదు చేసినట్లు వివరించారు. అరెస్ట్ అయిన వారు బీజేష్ కేరళ, వెంకటరమణ అనకాపల్లి, రామకృష్ణ అనకాపల్లి, వీరిని అరెస్టు చేయగా ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న రంజిత్ కేరళ, పవన్ అనకాపల్లి, నిరంజన్ అనకాపల్లి, విష్ణు కేరళ శ్రీజిత్ కేరళ, వీరిని వీలైనంత తొందరలో పట్టుకొని అరెస్టు చేస్తామని తెలిపారు. ఇంత పెద్ద మొత్తం గంజాయిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి అభినందించారు.

# మీ మానవత్వం ఏమయ్యింది?



## ఓ మహిళ విషయంలో ఇంత నిర్లక్ష్యమా.. జగన్‌పై చంద్రబాబు ఆగ్రహం

**అమరావతి,జూన్14(యదార్థవాది):** బాధిత మహిళ పోరాటానికి స్పందించకపోవడమే మానవీయతా? అని అధికార వైసీపీని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. కాకినాడకు చెందిన ఆరుద్ర అంశంపై సీఎం జగన్ ను ట్విట్టర్ వేదికగా ఆయన నిలదీశారు. కాకినాడకు చెందిన ఆరుద్ర విషయంలో వైసీపీ ప్రభుత్వం ఎందుకిలా మిగతా 2లో..



# తెలంగాణలో అమిత్ షా పర్యటన రద్దు

**ఖమ్మం జూన్14(యదార్థవాది)** అనివార్య కారణాల వల్ల కేంద్రమంత్రి అమిత్ షా ఖమ్మం పర్యటన వాయిదా పడిరదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ గుజరాత్ , మహారాష్ట్రలో బీభత్సం సృష్టిస్తున్న బిపర్‌జాయ్ తుఫాన్ కారణంగా అమిత్ షా పర్యటన రద్దయిందని అన్నారు. అమిత్ షా గుజరాత్‌లోనే ఉండి, తుపానును సమీక్షించాలని ప్రధాని మోదీ ఆదేశించారన్నారు. మోదీ, షా తుపాను సహాయక చర్యలను సమీక్షిస్తున్నారన్నారు. కాగా ఇప్పటి వరకు ఖమ్మంలో జరగని విధంగా అమిత్ షా బహిరంగ సభకు ఏర్పాట్లు చేశామని ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మంలో మిగతా 2లో..

నరసింహుల పేట, జూన్ 14 (యదార్థవాది): పూర్తయి పోయిన పనులకు మళ్లీ శంకుస్థాపనలు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేస్తున్నారని డోర్నకల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు బొల్లం గౌరయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అయిపోయిన పనులకు శంకుస్థాపనలు ఏంటని పార్టీ ప్రచారం కోసం శంకుస్థాపనల పేరుతో అధికారులను వెంటబెట్టుకొని తిరుగుతున్నాడని ఆయన విమర్శించారు. రాబోయే రోజులు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయకు ప్రజలు గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈసారి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్. శ్రీనివాస్. అనిల్. తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### హాజరైన ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి డిఎస్పి యాదగిరి రెడ్డి సిఐ శ్రీధర్



తూప్రాన్, జూన్ 14 (యదార్థ వాది) తూప్రాన్ మండలంలోని ఘనపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ దేవాలయాన్ని సోమవారం ప్రారంభించారు. బుధవారం దుర్గమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన వేద పండితుల మంత్ర ఉచ్చరణల మధ్య జరిగింది. గోమాత ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన పిదప భక్తులు అమ్మవారిని సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఫ్డిసి. చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అమ్మవారికి 50 వేల కానుక సమర్పించుకున్నారు. విశిష్ట అతిథులుగా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం వీరిని గౌరవంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో దుర్గమ్మకు గ్రామంలోని భక్తులు పూజలు నిర్వహించి కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ మిద్దింటి పుష్ప నవీన్ గంగు మల్ల భాస్కర్ రెడ్డి, వార్డు మెంబర్ వినోద్ పాలకవర్గం సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొని దిగ్విజయం చేశారు.

## విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ లు డిపో మేనేజర్ పరమేశ్వరి



పెబ్బేరు, జూన్ 14 (యదార్థవాది) పెబ్బేరు ఆర్టీసీ డిపో పరిధిలోని ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తున్నామని బుధవారం వనపర్తి డిపో మేనేజర్ పరమేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పెబ్బేరు బస్టాండ్ లో బస్ పాస్ కౌంటర్ ను ఆమె ప్రారంభించారు.పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులు ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుల దగ్గర ధ్రువీకరణ పత్రం,ఆధార్,పాస్‌పోర్టు సైజ్ ఫొటో,అప్లికేషన్ తీసుకొని ఆర్టీసీ డిపోలోని కౌంటర్‌లో ఇచ్చి బస్‌పాస్ పొందాలన్నారు. 12 సంవత్సరాల లోపు బాలురకు, 18 సంవత్సరాల్లోపు బాలికలకు ఈ అవకాశముందన్నారు. అలాగే 8వ తరగతి నుంచి కళాశాలల వరకు చదివే విద్యార్థులకు రాయితీ పాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు అండగా అక్కమ్మ

### కస్తూర్బా పాఠశాలలో చేర్పించిన కౌన్సిలర్



పెబ్బేరు, జూన్ 14 (యదార్థవాది): పెబ్బేరు పట్టణ పరిధిలో మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ అక్కమ్మ తల్లిదండ్రులు లేని పిల్లలని అనాధ పిల్లల్ని ముందు ముందుగా మంచి భవిష్యత్తుగా ఎదగాలని నీరు పేద విద్యార్తినిలను అక్కమ్మ మంచి మనసుతో కస్తూర్బా పాఠశాలలో గత సంవత్సరంలో ఆరు మంది చిన్నారులను కస్తూర్బా పాఠశాలలో చేర్పించారు.మరి ఈ సంవత్సరం కూడా బుధవారం ఆరు మంది చిన్నారులను చేర్పించారు.కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ తల్లిదండ్రులు లేని పిల్లలకు మొదటగా అవకాశం ఇస్తామని తెలిపారు.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఇన్చార్జిగా పరిశోధనా సంచాలకులుగా డాక్టర్ పి.రఘురామి రెడ్డి నియమితులయ్యారు. రాజేంద్రనగర్ లోని వరి పరిశోధనా సంస్థ హెడ్ గా విధులు నిర్వహిస్తోన్న ఆయన బుధవారం పరిశోధనా సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఆయన పాలెం వరంగల్ ఏడిఆర్ గాను వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ గాను పనిచేశారు.

–రాజేంద్రనగర్, జూన్ 14 (యదార్థవాది)



కానరాలేదు. మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేశారు. సమావేశం జరగదన్న సమాచారం ఉందో తెలియదుగానీ, అధికారులే తాపీగా 12 గంటలకు రావడం కనిపించింది. ఎంపీపీ ఆవుల శైలజ, వైస్ ఎంపీపీ బాలచంద్రారెడ్డి, జెడ్పిటిసి పద్మ,కో ఆప్షన్ సభ్యులు సత్తార్ మాత్రమే సమావేశానికి హాజరుకాగా,మిగతా సభ్యులు సమావేశానికి హాజరుకాలేదు. 12.15 గంటల సమయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సభ్యులకు ఫోన్ చేసి ఆహ్వానించడం కనిపించింది.అయినప్పటికీ సభ్యులు సమావేశానికి హాజరయ్యేందుకు విముఖత చూపించారు. మరో 15 నిముషాలు చూసి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో సమయోత్తమయ్యే అవకాశాలు,డెయిరీ, వైద్యారోగ్యశాఖ,వేసవి కారణంగా నీటి ఎద్దడి, తదితర సమస్యలపై క్షుణ్ణంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. చాలా శాఖలపై ప్రజాప్రతినిధులకు అనుభవం లేకపోవడంతో అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు. ప్రజాప్రతినిధులకు అన్ని శాఖలపై పట్టు ఉంటేనే సుదీర్ఘంగా చర్చలు జరుగుతాయి.ప్రస్తుతం అలాంటి పరిస్థితి మండల సర్వసభ్య సమావేశంలో లేకుండా పోయింది.

# కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమిస్తున్న రవి

### బయ్యారం హత్ సే హత్ జోడో యాత్ర



ఇల్లందు, జూన్ 14 (యదార్థవాది): కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇల్లందు నియోజకవర్గ నాయకుడు డాక్టర్.జి.రవి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముసలయ్య,బయ్యారం పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సె హాత్ జోడో యాత్రలో పాల్గొన్న అయన బయ్యారం పట్టణంలో ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన డిక్లరేషన్,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణలో ప్రజా సంక్షేమ%శీ% బాగుండి,సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని అయన అన్నారు.కావున ప్రజలందరూ రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య,బయ్యారం పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ కేతమల్లు,సుధాకర్ రెడ్డి,కోడి శ్రీనివాస్,బండి యాదగిరి,కేశ నిరంజన్, రామగిరి వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానాల శ్రీనివాస్, పసిక తిరుమల్, ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ బి ఎన్ గోపాల్,ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్,ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ అరవిందస్వామి, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పాష,జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణ పనులు వేగవంతం చేయండి



తిరుపతి, జూన్ 14 (యదార్థవాది): నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చేయనున్న సుందరీకరణ పనులను బుధవారం సాయంత్రం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. నగరంలోని ముత్యాలరెడ్డి పల్లి కూడలి వద్ద ఉన్న ఐలాండ్ ను పరిశీలించారు. ఈ కూడలి వద్ద దండి మార్చ్ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కూడలి ఎడమ వైపున ఫ్రీ లెఫ్ట్ రోడ్డు కూడా వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. తిరుమల బైపాస్ రోడ్డులో గల ప్రకాశం మునిసిపల్ పార్కును పరిశీలించారు. పార్కు అపరిశుభ్రంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేసి వెంటనే శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. పార్కుకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. పార్కు వద్ద ఉన్న ప్రకటన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలన్నారు. శ్రీనివాస సేతు డౌన్ ర్యాంపు కింద ఏర్పాటు చేసిన లాన్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. డౌన్ ర్యాంపు కింద ప్రజలు కూర్చునేందుకు ఏర్పాట్లు చేస్తే వాహనాలు ఉంచి ఇబ్బంది పెడుతున్నారని పలువురు చెప్పారు. వెంటనే చుట్టూ ఇనుప పెన్సింగ్ వేసి పూల మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్ని కూడళ్లలో ప్రత్యేకమైన వేస్ట్ తో చేసిన బొమ్మలు, డివైడర్లలో మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ.లు దేవిక, మహేష్, తదితరులు ఉన్నారు.

# బ్రెజిల్ పర్యటనలో.. తిరుపతి ఎంపీ గురుమూర్తి

### కేంద్ర మంత్రి ఆధర్వంలో బ్రెజిల్ వెళ్లిన పార్లమెంటరీ కమిటీ



తిరుపతి, జూన్ 14 (యదార్థవాది) తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి వివిధ అంశాలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబడ్డ పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా నియమిపబడ్డారు. ఈ కమిటీ ఆదర్వంలో ఆయన బ్రెజిల్ వెళ్లారు. ఒక కేంద్ర మంత్రి తొమ్మిది మంది ఎంపీలతో కూడిన ఈ బృందం రెండు రోజుల క్రితం బ్రెజిల్ చేరుకొన్నారు. ఈ బృందానికి కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి అయినటువంటి ప్రహ్లాద్ జోషి నేతృత్వం వహిస్తున్నారు. ఈ పర్యటనలో పలు అంశాలపై అధ్యయనం జరపనున్నారని తెలియవచ్చింది. ముఖ్యంగా ఇండియా బ్రెజిల్ మధ్య సంబంధాలను దృఢ పరచడం,ఆ దేశ పార్లమెంటరీ విధి విధానాలు వారు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు వ్యవసాయంలో వారు అవలంబిస్తున్న అధునాతన పద్ధతులను ఈ బృందం అద్యయనం చేయనుందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. అలాగే మన రాష్ట్రానికి సంబంధించిన ఒంగోలు జాతి గిత్తల ద్వారా ఆ దేశం వాళ్ళు రూపొందించిన సాంకేతికత ద్వారా మన దేశానికనే మెరుగైన మంచి పాల ఉత్పత్తి సాధించారని ఆ టెక్నాలజీపై కూడా ఈ పర్యటనలో అధ్యయనం చేయనున్నాం అని తెలియజేసారు. ప్రజాస్వామ్య దేశాలైన ఇండియా బ్రెజిల్ వరుసగా భారతదేశం అయిదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, బ్రెజిల్ 10 వ స్థానంలో ఉన్నాయి కానీ ఫర్ క్యాపిటల్ విషయంలో మన దేశ ఫర్ క్యాపిటల్ రెండు వేల డాలర్లుగా ఉండగా బ్రెజిల్ దేశ ఫర్ క్యాపిటల్ పది వేల డాలర్లుగా ఉందని ఈ అంశంపై కూడా తమ అధ్యయనం ఉండబోతుందని ఆయన తెలియజేసారు. ఈ అధ్యయన కమిటీ బ్రెజిల్ వెళ్లిన సందర్భంగా జరిగిన సమావేశంలో ఆ దేశ ప్రముఖులు సెనేటర్ నెల్సిన్హో ట్రేడ్, (బ్రెజిల్ సెనేట్లో బ్రెజిల్ ఇండియా పార్లమెంటరీ ఫ్రంట్ అధ్యక్షుడు) మిస్టర్ రోడ్రిగో పచేకో (బ్రెజిల్ సెనేట్ అధ్యక్షుడు) బ్రెజిలియన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ మార్కోస్ పెరీరా, ఫెడరల్ డిప్యూటీ మిస్టర్ వినిసియస్ కార్వాల్హో ఇండియా-బ్రెజిల్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న.. కేటీఆర్ సభను అడ్డుకుంటాం



### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్ రెడ్డి

దేవరుప్పుల, జూన్ 14 (యదార్థవాది) దేవరుప్పుల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో 'బిజెపి మండలాధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి' అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 'బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డిని బిజెపి పార్టీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు'గా నియమించినందుకు శాలువాతో సన్మానించి,మిఠాయిలు తినిపించిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి నన్ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి, పార్టీ నాయకులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపి ఈ నెల 15న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు బిజెపి కేంద్ర మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్న సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం నుంచి బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఈ నెల 17న పాలకుర్తి నియోజకవర్గానికి వస్తున్న కేటిఆర్ ను,కేటిఆర్ సభను అడ్డుకుంటామని గత నెల మార్చిలో కురిసినభారీవడగళ్ల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని స్వయంగా ముఖ్యమంత్రి వచ్చి దెబ్బతిన్న పంటలను పరిశీలించి సుమారు 1520 ఎకరాల పంటనష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తామని చెప్పి ఇంతవరకు రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇలాంటి బూటకపు మాటలను చెప్పే బిఆర్ఎస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన బిద్ది చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చింత సృజన్,మండల కార్యదర్శి గుగులోతు తిరుపతి, కాసాని సత్తయ్య, బీజేవైఎంఅధ్యక్షుడుకరుణాకర్,ఉదయ్,భాస్కర్,గణేష్,యాకన్న, భాస్కర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి లో.. సాయి విగ్రహ ప్రతిష్ట

### హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, జూన్ 14 (యదార్థవాది): రాజేంద్రనగర్ డివిజన్ పరిధి ఉప్పరపల్లి గ్రామంలో శ్రీవీరాంజనేయ భక్త సమాజం వారి ఆధ్వర్యంలో జరిగిన సాయిబాబా విగ్రహప్రతిష్ట ఉత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని సాయినాథుని కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో సామ ఇంద్రపాల్ రెడ్డి ధర్మరెడ్డి పలుగుచెరువు మహేష్ రగడంపల్లి శ్రవణ్ నరేష్ యాదవ్ పిట్టల శివ ముదిరాజ్ జాన్ పాల్ గ్రామస్థులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ గ్రామంలో మాతా మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.వారితో పాటు స్థానిక మేయర్ మహేందర్ గౌడ్ రాందాస్ బీఆర్ఎస్ అధ్యక్షులు సురేష్ గౌడ్ పాపయ్య యాదవ్ స్థానిక నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

–రాజేంద్రనగర్, జూన్ 14 (యదార్థవాది)

## ఈ నెల 15, 16 తేదీలలో పుస్తక ప్రదర్శన

### నాలెడ్జ్ మేనేజ్మెంట్ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు

రాజేంద్రనగర్, జూన్ 14 (యదార్థవాది): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ నాలెడ్జ్ మేనేజ్మెంట్ సంయుక్తంగా ఈ నెల 15, 16 తేదీలలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం సమీపంలో ఉన్న నాలెడ్జ్ మేనేజ్మెంట్ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న ఈ పుస్తక ప్రదర్శనలో భారత వ్యవసాయ పరిశోధన మండలి ప్రచురించిన వ్యవసాయ ఉద్యాన వెటర్నరీ ఫిషరీస్ విభాగాలకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచనున్నారని విశ్వవిద్యాలయం గ్రంథ పాలకులు డాక్టర్ ఎన్.పి. రవికుమార్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని విశ్వవిద్యాలయం అధ్యాపకులు విద్యార్థులు ఉద్యాన వెటర్నరీ విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాలలో ఉన్న భారత వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలోని వివిధ పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో ఇటువంటి పుస్తక ప్రదర్శన కేవలం 'ఐకార్' ప్రచురణలే ప్రదర్శనలో ఉంచడం ఇదే తొలిసారి అని డాక్టర్ రవికుమార్ తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు అందుబాటులో ఉంటుందన్నారు.

## డివిజన్ పరిధిలో వార్డు కార్యా లయాలు

### ప్రజల సమస్యలకు పరిష్కారం

### ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల



హయత్ నగర్, జూన్ 14 (యదార్థవాది) ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో పరిపాలన సౌలభ్యం కోసం జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాల ఏర్పాటు. డివిజన్ వారీగా వార్డు కార్యాలయాల ఏర్పాటు వల్ల ప్రజల వివిధ సమస్యల పరిష్కారం సులభతరం ఔతుందనీ ఆ దిశగా ఆలోచించడం సముచితమని బుధవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన చర్చా కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అభిప్రాయం తమ వెలిబుచ్చారు. సమావేశంలో నర్సింహా రెడ్డితో పాటు సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్ నియోజకవర్గం పలు డివిజన్ల కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి చింతల అరుణ సురేందర్ యాదవ్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్లోని జడ్జస్ కాలనీలో ఈ నెల 16వ తేదీన నూతనంగా వార్డు కార్యాలయం ప్రారంభం కానుందని అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్యలు తీర్చే విధంగా అందుబాటులో ఉండనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.

జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటన చేయడంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం "థాంక్యూ సీఎం సార్" అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. ఇటీవల కాలంలో గోకవరం గ్రామం డ్రైవర్స్ కాలనీకి చెందిన నక్క ప్రసాద్, రాజేశ్వరి ల కుమారుడు జీసస్ విన్సీ ప్రాణాంతకమైన జన్యుపరమైన వ్యాధితో మృత్యువుతో పోరాడి విజయం సాధించిన విషయం తెలిసిందే. గోకవరం మండల పరిషత్ అధ్యక్షులు సుంకర శ్రీవల్లి వీరబాబుకు బాబు అనారోగ్య పరిస్థితిని వివరించగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తే ఎమ్మెల్యే చంటిబాబు సానుకూలంగా స్పందించి బాబుకు సీఎంఆర్ఎఫ్ అందే విధంగా కృషి చేశారు. బాబు వైద్య ఖర్చులు నిమిత్తం ఉన్న ఇంటిని కూడా అమ్ముకొని అప్పుల పాలైన ఆ కుటుంబ సభ్యులకు ఇప్పుడు చేతికందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.6 లక్షలు చెక్కు, నాలుగు లక్షల 50 వేలు చెక్కు వచ్చేలా చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే చంటి బాబుకు, గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబుకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు




**ఇల్లందు, జూన్ 14 (యదార్థవాది):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది వేడుకలలో భాగంగా ఇల్లందు సి హెచ్ సి నందు ఇంచార్జ్ డాక్టర్.సాయి చరిష్మా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్.తేజశ్రీ, డాక్టర్.విజయ, డాక్టర్.సింధు, డాక్టర్.లాస్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించలన్నారు. నిత్య జీవితం లో పళ్లను ఎక్కువగా ఆహారంగా తీసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ నర్స్ లు జగదాంభ,పర్వీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ కోణంలో ఉచిత వైద్యం

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సబిత**



**పహాడీషరీఫ్, జూన్ 14 (యదార్థవాది):** మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ ఆలోచన చేసి పేదలకు ఉచిత వైద్యం అందజేస్తున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలో 22వ వార్డు వాదీ హాదీస్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ మార్గనిర్దేశంలో వైద్య రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు.అర్బన్ హెల్త్ సెంటర్లు,బస్తీ దవాఖానలతో పట్టణ పేద ప్రజల సుస్థిని నయం చేయటానికి దోహదపడుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలలు, పిహెచ్సిలు,అర్బన్ పిహెచ్సిలు, 500 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసి ఆరోగ్య తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.మానవీయ కోణంలో ఆలోచించి కేసీఆర్ కిట్,అమ్మ వడి,న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్నారని తెలిపారు.మన ప్రాంతంలో ఒక మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటికే గచ్చిబౌలిలో టీమ్స్ ఏర్పాటు అయిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించిన నూతన యూపిహెచ్సి లో బీపీ పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ అబ్దుల్ బిన్ సాధి, వైస్ చైర్మన్ ఫర్హా నాజ్ ,జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు,స్థానిక కౌన్సిలర్లు సౌద్,షేక్ అబ్జల్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ లో నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో హాస్పిటల్ సూపర్ డెంట్ డాక్టర్ శంకర్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ జయలక్ష్మి, వైద్య సిబ్బందిని సన్మానించిన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

*-నల్లకుంట, జూన్ 14 (యదార్థవాది)*

## సంగప్ప సుడిగాలి పర్యటన



**నారాయణఖేడ్/కంగ్టి, జూన్ 14 (యదార్థవాది)** రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి జానవాడే సంగప్ప ఖేడ్ డివిజన్ లో సుడిగాలి పర్యటన చేశారు.ఖేడ్ లోని నాగుల్ గిద్ద మండల పరిధిలోని కారేముంగి గ్రామంలో శుభ కార్యంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.అదే విదంగా అనారోగ్యంతో బాధ పడుతున్న కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.బీజేపీ లీడర్లు పాల్గొన్నారు.

తదితర పథకాలు అందిస్తున్నారని అదేవిధంగా రోగులకు డాక్టర్లు సైతం మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ దినోత్సవం తాండూరు పట్టణ కేంద్రంలోని భవాని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరై ముందస్తుగా ఆరోగ్య సిబ్బంది నిర్వహించిన బతుకమ్మ ఆటలో



అందించడం జరిగిందని పేర్కొన్నారు. కంటి వెలుగు వైద్య శిబిరం ద్వారా కెసిఆర్ కిట్ పొందినవారు, కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు చేసుకున్న మహిళలు, తదితర వైద్య సేవల, సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొందిన మొత్తం వెయ్యి మంది మహిళలు కృతజ్ఞతా భావంతో సమావేశంలో పాల్గొని, వారు లబ్ధి పొందిన అంశాన్ని సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, సూపరింటెండెంట్ డాక్టర్ దరిమిది రవిశంకర్, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో రక్తదాన శిబిరం

**గోదావరిఖని, జూన్ 14 (యదార్థవాది)** సింగరేణి ఏరియా హాస్పటల్ లో బుధవారం ప్రపంచ రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాసు హాజరై రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానంలో పాల్గొన్నవారికి పండ్లు మరియు సర్టిఫికెట్స్ అందించారు. ఈ సందర్భముగా జియం మాట్లడుతూ రక్త దాన ఆవశ్యకతను తెలియజేస్తూ 45 కిలోలు ఉన్న స్త్రీ పురుషులు 18 సంవత్సరములు నిండి 60 సంవత్సరముల లోపు ఎవరైనను రక్తదానం చేయవచ్చని, అన్నింటిలో కెల్ల విలువైనది రక్తదానం అని ఇట్టి రక్తదానం సంవత్సరములో నాలుగు సార్లు ఇవ్వవచ్చని తిరిగి మూడు నెలలలో కొత్త రక్తం వస్తుందని ఎటువంటి అపోహలు లేకుండా రక్తదానం చేస్తే ఎందరికో విలువైన ప్రాణదానం చెసిన పుణ్యఫలితం దక్కుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారి ప్రాణాలను కాపాడినవారుతారని తెలిపారు. కొందరికి ప్రత్యేక పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరవ మవుతుందని తల సేమియా వ్యాది గ్రస్తులకు వివిద ఆఫరేషన్స్ జరిగినపుడు అనుకోని సంఘటనలో యాక్సిడెంట్స్ జరిగి రక్తం కోల్పోయినపుడు రక్తం అవసరమవుతుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో యువిటిసిలో బదిలి వర్కర్స్ గా వృత్తి శిక్షణ పొందుతున్న 18 మంది, ఏరియా హాస్పటల్ డాక్టర్స్ నామ సుమన్ మెడికల్ ఆఫీసర్,



పాథల జిస్టు డాక్టర్ విష్ణుమూర్తి కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమములో టిబిజికెయస్ ఆర్జీ- 1 ఉపాధ్యాక్షుడు గండ్రా దామోదర్ రావు. డి వైసియంపోలు కిరణ్ రాజ్ కుమార్, అంబిక, డాక్టర్ విష్ణుమూర్తి, ఏరియా హాస్పటల్ పిట్ సెక్రటరీ రత్నమాల, టిబిజికెయస్ కేంద్ర కమిటి సభ్యుడు యదవ రెడ్డి, సం క్షేమాధి కారి ఫిరోజ్ ఖాన్, అద్ది కారులు అంజనేయప్రసాద్, వీరారెడ్డి, యంవిట్స డివైయస్ఇ వేణుగోపాల్, ఆఫీస్ సూపరిండెంట్ శ్రీనివాస్ అధిక సంఖ్యలో మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఆప్టోమ్స్ ను.. ఆరోగ్య కేంద్రాలలో కొనసాగించాలి

**ఇల్లందు, జూన్ 14 (యదార్థవాది):** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆప్టోమ్స్ గా మొదటి దశ,రెండవ దశలో అత్యంత కీలక పాత్ర పోషించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలుపెరుగని కృషి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆప్తాల్మిక్ అసిస్టెంట్స్ ఆప్టోమెట్రిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భాషిపాక రాజేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి రమేష్ తెలిపారు.గత 25 సంవత్సరాలుగా గత ప్రభుత్వాలేవీ పట్టించుకోక పోయినప్పటికీ మన స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావులు తమను గుర్తించి కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేసే వీలు కల్పించి గుర్తింపు తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమైన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తాము ఎంతో చొరవ చూపుతూ కష్టపడి పని చేస్తున్నాము అని తెలియజేశారు.మొదటి దశ కంటి వెలుగు కార్యక్రమంలో కూడా తమను కేవలం 6 నుంచి 8 నెలల పాటు పనిచేయించుకుని పట్టించుకోకుండా వదిలేశారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుతం రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమంలో వారు 1500 మంది ఆప్టోమ్స్ అనేక ప్రకటనలను చూసి వచ్చిన శాశ్వత విజన్ సెంటర్లు అనే ప్రకటనలు చూసి తాము ప్రస్తుతము చేస్తున్నటువంటి ప్రైవేటు సంస్థలలోని ఉద్యోగాలను



వదిలివేసి శాశ్వత ప్రాతిపదికన ఈ ఆప్టోమ్స్ ఉద్యోగాలు నిలబడతాయని ఉన్న ఉద్యోగాలను,క్లీనిక్ లను వదిలేసి వచ్చి ఇందులో చేరామని వాపోయారు.కాబట్టి తమను శాశ్వత ప్రాతిపదికన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పల్లె బస్తీ దవాఖానాలలో శాశ్వతంగా నియమించుకొని తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి పై విషయాలన్నింటినీ పరిశీలించి 1500 మంది ఆప్టోమ్స్ జీవితాలను దృష్టిలో ఉంచుకొని తమకు సత్వర న్యాయం చేయాలని ఇల్లందు ఏరియా డిఒపి గంథం వెంకటేశ్వర్లు,నాగ మోహిని కోరారు.

### హెల్త్ హబ్ గా తెలంగాణ..

# ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

**రామంతపూర్, జూన్ 14 (యదార్థవాది):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం రామంతపూర్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెల్త్ హబ్ గా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, వైద్యో నారాయణ అంటారు అంటే వైద్యం చేసే వారిని హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం దేవుడు అని వ్యాఖ్యానిస్తుంటారు. కరోనా లాంటి విపత్తును తట్టుకొని రూపొందించబడిన వ్యాక్సిన్ మన హైదరాబాద్ గడ్డ నుంచే తయారు కావడం ఎంతగానో సంతోషించాల్సిన విషయం కరోనా సమయంలో వైద్యులు, వైద్య సిబ్బంది చేసిన కృషి వెలకట్టలేనిదని తెలిపారు. అది పవిత్రమైన వృత్తి అని తెలిపారు. మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం, ఆరోగ్యం మహిళ, గర్భిణీ స్త్రీల కోసం, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు లను ప్రారంభించారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్నారని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్య లక్ష్మి, కేసీఆర్ కిట్టు లాంటి సంక్షేమ పథకాలను మహిళలకు



అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఏహెచ్ఓ నారాయణరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రమాదేవి డాక్టర్లు సౌందర్య లత మంజుల రమాదేవి శ్రీనివాస్, మెడికల్ సూపర్వైజర్ భోగ ప్రకాష్ మల్కాజ్గిరి డాక్టర్లు నర్సులు ల్యాబ్ టెక్నీషియన్లు ఆశా వర్కర్లు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంక్షేమ సంఘాల లబ్ధిదారులు బిఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి జెసిబి రాజు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో.. హాథ్ సే హాథ్ జోడో యాత్ర

**కుత్బుల్లాపూర్, జూన్ 14 (యదార్థ వాది)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 లో బుధవారం జెండా ఎగరవేసి, ఇందిరమ్మ కాలనీ ఫేస్ -2 వరకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి గడప గడపకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర చేస్తూ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుంటూ కరపత్రాలను అందజేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వందనీతిని అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యూత్ కమిషన్




ను ఏర్పాటు చేసి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్ సీహెచ్ జీతయ్య బీ శంకర్ ఏ మధుసూదన్ రెడ్డి అంజాద్, కొలన్ జీవన్ రెడ్డి అమృతయ్య లక్ష్మణ్ రఫాత్ ఎమ్ ఎస్ చౌదరి అరవింద్ బీఈ.రాజు కొలన్ సత్తి రెడ్డి ఏనుగుల సత్తి రెడ్డి మాధవ్ రెడ్డి వీర బాబు మహేష్ ఎన్ఎస్యుఐ లీడర్ గొంగుల నవీన్ మహిళా నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**గోదావరిఖని, జూన్ 14 (యదార్థవాది):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాల ప్రారంభంతో ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ ఆవరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా చికిత్స చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. కాలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ కి మెప్పించి ఒప్పించి వారి ఆశీర్వాదంతో ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయించాన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**60 సెకన్లలో 240 మొక్కలు నాటిన బాలికలు**



**గోదావరిఖని, జూన్ 14 (యదార్థవాది):** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికా సాధికారత మిషన్ బాలికలు ఎన్టీపీసీ రామగుండం టౌన్షిప్లోని మామిడి తోటలో 120 మొక్కలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సునీల్ కుమార్ సమక్షంలో నాటారు. ఈ సందర్భంగా సునీల్కుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటడం, నీరు పోయడం, సంరక్షించడం వంటివి చేస్తే మంచి ఫలాలు లభిస్తాయన్నారు. అలాగే, జీఈఎం అమ్మాయిలను సరిగ్గా పోషించినప్పుడు, వారు అభివృద్ధి చెందుతారు. మొక్కలు ఏ ప్రదేశానికైనా అందాన్ని పెంచుతాయనీ, అదే విధంగా మా యువ జీఈఎం అమ్మాయిలు ఆనందాన్ని వెదజల్లుతారు, మా టౌన్షిప్ను అపారమైన ఆనందం శక్తితో నింపుతారని ఆయన తెలిపారు. టీఏడీతో సమన్వయంతో ఎన్టీపీసీ రామగుండం సీఎస్ఆర్ సీడీ చేసిన ఈ చొరవ, జీఎం బాలికలకు పర్యావరణ స్పృహను కలిగించడంతో పాటు ఫలాలను ఇచ్చే మొక్కలతో టౌన్షిప్, పచ్చని కవర్ను జోడించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రసేన్జిత్ పాల్, (ప్రాజెక్ట్), దేశాయ్, మోహన్ రెడ్డి, అనిల్ కుమార్ వేముల, ఠాకూర్, (నిర్వహణ), తపస్ సాహా, బిజోయ్ కుమార్ సిక్దర్, ఉషా కుమార్, ప్రెసిడెంట్ (డీఎంఎస్), సభ్యులు యూనియన్, అసోసియేషన్ ఆఫీస్ బేరర్లు, సచ్చదేవ స్కూల్ చైర్మన్, ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి ఆట వస్తువులు

**ఘనంగా వకీల్ సాబ్ జన్మదిన వేడుకలు**



**గోదావరిఖని, జూన్ 14 (యదార్థవాది):** గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన అడ్వకేట్, బుధవారం తన పుట్టిన రోజు వేడుకలను అందరిని ఆలోచింపజేసేలా వినూత్నంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. న్యాయవాది, జన అధికార సమితి అధ్యక్షుడు, బీసీ అడ్వకేట్స్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి వేంకటేశ్వర్లు తన పుట్టిన రోజున సేవ సంకల్పానికి పూనుకున్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ సమీపంలోని చైతన్యపురి కాలనీలోని అంగన్వాడీ బడిలో నిరుపేద కుటుంబాల చిన్నారుల కోసం, జ్యోతిగాంధీ పౌండేషన్ నిర్వహణలో అంగన్వాడీ బడికి ఆకట్టునే పిల్లల కుర్చీలు, ఆట వస్తువులను అందించారు. పిల్లల మధ్య బర్త్ డే కేక్ ను కట్ చేసి, పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. బడి అవరణలో మొక్కలను నాటారు. వేంకటేశ్వర్లు చేపడుతున్న సేవ నిరతిని పలువురు కొనియాడారు. మానవ సేవయే మాధవ సేవని, బాధల్లో ఉన్న వారికి చేయూత నివ్వటం మానవ ధర్మమని పలువురు అన్నారు. పౌండేషన్ కార్యనిర్వహకుడు దయానంద్ గాంధీ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు సంస్థల ప్రతినిధులు వేల్పుల మురళీధర్ యాదవ్ కే.ఎస్.వాసు కనకయ్య, శంకర్ పద్మావతి, శ్రీదేవి స్వర్ణలత, శారద తిరుమల మినహజ్, బాగ్యలక్ష్మి, శైలజ, మహేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## దిశా యాప్ పై అవగాహన



**చోడవరం, జూన్ 14 (యదార్థవాది)** చోడవరం పట్టణంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో దిశా యాప్ పై బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు ప్రయాణికులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ యాప్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కానిస్టేబుల్ శ్రీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పట్టణానికి చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూర్ శాఖ ప్రతినిధి,ఆర్టిస్ట్ అహమ్మద్ ఎక్కువసార్లు రక్తదానం చేసినందుకు బుధవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజభవన్ లో గవర్నర్, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షురాలు తమిళ సై నుంచి అవార్డును అందుకున్నారు.

-మోత్కూరు, జూన్ 14 (యదార్థవాది)

## గంగపుత్రుల.. భవన నిర్మాణానికి భూమి పూజ



**ఉప్పల్, జూన్ 14 (యదార్థవాది):** ఉప్పల్ డివిజన్ లోని న్యూ విజయపురి కాలనీలో గంగపుత్ర సంఘం నూతన భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తవిడబోయిన గిరిబాబు, న్యూ విజయపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగి రెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి కాయ హనుమంత్ వెంకట పాపయ్య, జి ఆంజనేయులు, పబు నర్సింహా, దానయ్య, నర్సింహా రెడ్డి పూస సతీష్ కుమార్, నర్సింహా, శంకరయ్య గంగపుత్ర సంఘం నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.

## ఆటో డ్రైవర్ల.. సమస్యల పరిష్కారానికి కృషి: లక్ష్మారెడ్డి



**చిలుకానగర్, జూన్ 14 (యదార్థవాది):** బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పూరి లోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని చిలుకానగర్ ఆటో యూనియన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మాస శేఖర్, ఆటో యూనియన్ అధ్యక్షుడు యాదగిరి, రఫిక్, మల్లేశ్, తిరుపతి, వెంకటేశ్,శివ శంకర్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

### కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**మౌలాలి, జూన్ 14 (యదార్థవాది):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని తిరుమలనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తుందని, మంచి పోషకాలతో కూడిన సన్నబియ్యం ఆహారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పేద ప్రజలకు గురుకులాల ద్వారా ఉచితంగా ఉన్నత విద్యను అందించడం, అలాగే ప్రభుత్వ విద్యావ్యవస్థల బలోపేతం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాకేష్, అనితరాణి, అరుణాదేవి, గాయత్రి, సరిత, హరిష్చంద్ సిబ్బంది కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మురళీకృష్ణ, చంద్ర శేఖర్, రాజు, శశికళ స్థానిక నాయకులు శేఖర్ గౌడ్, దండెం నరేందర్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి.. విడో ఫండ్ అందజేత



**నారాయణపేట, జూన్ 14 (యదార్థవాది):** నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎండి యూనస్ గత సంవత్సరం డిసెంబర్ నెలలో అనారోగ్య కారణాలవల్ల మరణించగా వారి భార్య బేగం, కుమారుడు ఎండి ఇలియాస్ లకు విడో ఫండ్ కింద 10 వేల రూపాయల చెక్కును ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, పిల్లల విద్యా అభ్యసనమొదలగు వివరాలను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన పెన్షన్, ఉద్యోగం త్వరగా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమములో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కౌముది, మరణించిన పోలీసు కుటుంబ సభ్యులు షహినాస్ బేగం, ఎండి ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ షో బ్రోచర్ ను ఆవిష్కరణ

### ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి



**తిరుపతి, జూన్ 14 (యదార్థవాది):** క్రెడాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ ఎక్స్ పో 2023 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఆగస్టు నెల 11, 12, 13 తేదీల్లో తిరుపతిలో జరగనున్న ప్రాపర్టీ షో బ్రోచర్ ను భూమన కరుణాకర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతిలో వందలాది ఎకరాల విస్తీర్ణంలో స్థలాల రిజిస్ట్రేషన్ల నిలుపుదలకు ఉద్దేశిస్తూ ఇటీవల వెలువడిన 22 /ఏ ఉత్తర్వులను ఉపసంహరింపజేసినందుకు భూమన కరుణాకర రెడ్డి ని క్రెడాయ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ 22/ఏ ఉత్తర్వుల రద్దు విషయంలో ఎన్ని విమర్శలు ఎదురైనా పట్టించుకోలేదు. ఈ సమస్య ను పరిష్కరించడాన్ని సామాజిక బాధ్యతగా భావించాను, తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల కింద 60 అడుగులు, 80 అడుగులు, 100 అడుగుల మేరకు , 18 రోడ్లను విస్తరించడం జరిగింది, దీనివల్ల తిరుపతిలో మరో 3, 800 ఎకరాల మేరకు స్థలాలు గృహ నిర్మాణ అవసరాల కింద అందుబాటులోకి వచ్చాయి, మాస్టర్ ప్లాన్ రోడ్లకు మా కుటుంబ సభ్యుల పేర్లను పెట్టుకోలేదు, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అనన్య సేవలు అందించిన దివ్య పురుషుల పేర్లనే పెట్టాము దీన్ని ఒక కొత్త తిరుపతి గానే భావించాలి. క్రెడాయ్ కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తూ, కొత్తగా చేపట్టే నిర్మాణాలకు స్వామి సేవలో తరించిన వారి పేర్లను పెట్టాలని సూచిస్తున్నానన్నారు. తిరుపతి గంగ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడానికి సహకరించిన క్రెడాయ్ ప్రతినిధులకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ అధ్యక్షుడు రాంప్రసాద్ రావు చైర్మన్ శ్రీనివాసులు కార్యదర్శి రాజేష్ బాబు, కోశాధికారి రాజశేఖర్ రావు, మాట్లాడుతూ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సహకారంతోనే గత కొన్ని సంవత్సరాలుగా క్రెడాయ్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఇందుకు ఎప్పటికీ వారికి రుణపడి వుంటామని తెలిపారు. తిరుపతిలో రోడ్లు అభివృద్ధి చేసిన ఘనత భూమన కరుణాకర రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌కే దక్కుతుందని ఈ సందర్భంగా వారిని ప్రశంసించారు.

# ఇంటి నిర్మాణానికి.. 10 లక్షల సాయం ఇవ్వాలి

### పాలడుగు భాస్కర్



**మధిర, జూన్ 14(యదార్థవాది)** రాష్ట్రంలో ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం కోసం కేంద్రం ప్రభుత్వం ఐదు లక్షలు రూపాయలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం మరో ఐదు లక్షల రూపాయలు కలిపి 10 లక్షల రూపాయలు ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని సిపిఎం మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక బోడిపూడి భవనంలో వుట్ల శంకర్ రావు అధ్యక్షతన సిపిఎం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు వెంటనే స్పందించి పేదలను ఆదుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం 2023 సంవత్సరం నాటికి దేశవ్యాప్తంగా ఇల్లు లేని పేదలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారని,రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లతో పేదోళ్ళ సొంతింటి కలలో నిజం చేస్తామని హామీలు ఇచ్చారని ఈ హామీలను వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇల్లు లేని పేదలకు కేంద్ర ఐదు లక్షల రూపాయలు రాష్ట్రం ఐదు లక్షల రూపాయలు మొత్తం10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఇవ్వాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు తక్షణ మంజూరు చేయాలన్నారు.రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హామీల అమలు కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, సీపీఎం మండల కార్యదర్శి మందా సైదులు,మద్దాల ప్రభాకర్,షేక్ ఉద్దండు సాహెబ్.దొంతి వీరాచారి,వడ్డాణపు మధు, కారుమంచి జోజి, కుక్క మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు

### మహిళా ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం

### తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం



**హైదరాబాద్, జూన్ 14 (యదార్థవాది):** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అద?్యక్షుడు డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ ఆధ్వర్యములో మహిళా ఉద్యోగుల కోసం జరిగిన కాన్సర్ అవగాహనా సదస్సులో మహిళా ఉద్యోగులు వందలాదిగా పాల్గొని విజయవంతం చేసారు. ఎం ఎన్ జె కాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ జయలత ఆధ్వర్యములో వైద్య సిబ్బంది మహిళా ఉద్యోగులకు రకరకాల క్యాన్సర్ల గురించి, వాటిని ముందస్తుగా ఎలా గుర్తించాలని వివరించారు. వందలాది ఉద్యోగులకు స్క్రీనింగ్ టెస్ట్‌లు చేసి, వారికీ తగు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రములో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నీతూ ప్రసాద్, కమీషనర్, వాణిజ్య పన్నుల శాఖ, జయలత డైరెక్టర్, ఎం ఎన్ జె కాన్సర్ హాస్పిటల్, ట్వింకిల్ జాన్ డి.ఐ.జి.రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, సుభాషిణి డి.ఐ.జి. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, వసుంధర జాయింట్ డైరెక్టర్, పెన్షన్ పేమెంట్, వల్లి సుబ్బలక్ష్మి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, సీమ ముజీబ్, సుజాత, జానకి హాజరై, మహిళల కోసం ప్రత్యేక సదస్సును నిర్వహించినందుకు జిల్లా కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావుపిలుపు మేరకు, జిల్లా సంఘం తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ఈ మహిళా సదస్సు అని తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు, వైద్య ఆరోగ్య మంత్రి టి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బంగారు తెలంగాణ కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి వెంట ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉంటారని, ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రములో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరద రాజు, కుర్రడి శ్రీనివాస్, ఖాలెద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శంకర్, ముఖీమ్, శ్రీధర్, ఎం ఎన్ జె కాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షురాలు అరుణ జ్యోతి, కార్యదర్శి శివ కుమార్, చంద్ర శేఖర్, వివిధ యూనిట్ల అధ్యక్షా కార్యదర్శులు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాయవరం తహసీల్దార్ కు అవార్డు



**పాయకరావుపేట, జూన్ 14 (యదార్థవాది):** అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండల తాసిల్దార్‌కు ఉత్తమ తాసిల్దార్ అవార్డును బుధవారం జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి చేతుల మీదుగా అందుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందజేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో అంకితభావంతో పని చేయటాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ ఈ అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాన్వి నర్సీపట్నం ఆర్డిఓ జయరాం పాల్గొన్నారు.

# పోలీసుల పని విధానంపై విద్యార్థులకు అవగాహన

### ఐపీఎస్ అకాడమీ డైరెక్టర్.సందీప్ శాండిల్య



**రాజేంద్రనగర్, జూన్ 14 (యదార్థవాది):** రాజా బహదూర్ వెంకట రామరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ నందు రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 14 తేదీన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పోలీసుశాఖ పై అవగాహన కల్పించడంలో భాగంగా పోలీసు అకాడమీ నందు రెండు రోజుల సందర్శన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.రాణిరుద్రమదేవి సమావేశ మందిరము నందు బుధవారం మొయినాబాద్ మండలములోని ఐదు జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ పాఠశాలలు (బాకారం హిమాయత్ నగర్ అజీజ్ నగర్ కనకమామిడి చిలుకూరు)కు చెందిన 214 మంది బాలబాలికలు ఈ అవగాహన కార్యక్రమములో పాల్గొన్నారు. రాణి రుద్రమదేవి సమావేశ మందిరము నందు మొదటగా విద్యార్థులకోసం పోలీసు శిక్షణకు వృత్తికి సంబంధించిన లఘు చిత్రాలు ప్రదర్శించి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అకాడమీ డైరెక్టర్.సందీప్ శాండిల్య మాట్లాడుతూ అకాడమీ నందు మెరుగైన వసతులకు ఎన్నో రూపకల్పనలు చేస్తూ రాబోవు ఎస్సై శిక్షణార్థుల కోసం సన్నద్ధమవుతున్నామని తెలిపారు.అందులో భాగంగా ట్రైనీల ఫిట్నెస్ కోసం అకాడమీ నందు బీచ్ వాలీబాల్ ఫుట్ బాల్ క్రికెట్ పిచ్ ఫుట్ బాల్ 4%ఇ%100 రిలే ఈవెంట్ లను ఏర్పాటు చేశామని 214 మంది బాలబాలికలు వీటిని ఉపయోగించు కోవాలన్నారు. సమాజంలో భాగమైన పోలీసులు గురించి భావిభారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో స్ఫూర్తి పొందే విధంగా పోలీసు అకాడమీ ఉండాలని దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 2 రోజుల సందర్శన కార్యక్రమాల ఏర్పాట్లు చేశామన్నారు. వేసవి సెలవులలోనూ ఆదివారాలోనూ ఎప్పుడైనా అకాడమీకి వచ్చి తమకు ఇష్టమైన ఆటలను ఆడుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ డా.నవీన్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు వృత్తి విద్యార్థులకు ఇన్స్పిరేషన్ ఎంటర్ టైన్మెంట్ యేడుకేటివ్ గా ఉండాలని ఈ రెండు రోజుల సందర్శన ఏర్పాటు చేశామన్నారు. కష్టాల్లో ఉన్న వారికి మొదట గుర్తొచ్చేవారు ఖాకీ డ్రస్సు వారేనన్నారు. భగవత్ గీతలో కృష్ణుడు చెప్పినట్లుగా కష్టాల్లో ఉన్నవారి కష్టాలను తమవిగా భావించి సేవ చేయటమే ఉత్తమమైన సేవ అన్నారు. విద్యార్థులు తమకిష్టమైన అంశాలలో ప్రతిభను కనబర్చాలన్నారు. అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ ఐపీఎస్ అనసూయ మాట్లాడుతూ పోలీసు వృత్తి కష్టమైనా ఇష్టమైన వృత్తిగా మలచుకోవాలని సూచించారు. ఒకసారి ఇందులో ప్రవేశిస్తే ఎవరూ బయటికి వెళ్ళరన్నారు.ఇరవై నాగులు గంటలు పని చేస్తూనే ఉంటారని చెప్పారు. అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ రాఘవరావు మాట్లాడుతూ పోలీసు శిక్షణ అకాడమీ పనితీరు తెలిపేందుకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే బాలబాలికలకు ఈ సదవకాశాన్ని ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అకాడమీ డైరెక్టర్ సందీప్ శాండిల్య సూచనల మేరకు ఏర్పాటు చేశామన్నారు. ఈ రెండు రోజుల్లో అకాడమీ నందలి ఎన్నో అంశాలను మ్యూజియంను సందర్శించి స్ఫూర్తి పొందాలన్నారు. డైరెక్టర్ కోరిక మేరకు విద్యార్థులందరికి క్యాన్వాస్ బూట్లు అందిచ్చామన్నారు. ఈ 214 మంది విద్యార్థుల కోసం అవుట్ డోర్ అధికారులైన రమణ భూపాల్ శ్రీదేవి ఎడి లను ప్రత్యేకంగా విధులను అప్పగించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల టీచర్లు మెహరున్నీసా యాదగిరి ఆదిబాబు ధనలక్ష్మి, సత్యనారాయణలు మాట్లాడుతూ ఇదొక గొప్ప అవకాశమని తమ జీవితంలో గుర్తుంచుకోదగిన విషయమన్నారు. మామూలుగా పోలీసంటే అందరికీ భయమని వారితో ఎవరు కలవరని కానీ మాకు మా విద్యార్థులకు జీవితంలో గుర్తుంచుకోదగినదిగా నిలుస్తుందన్నారు. అకాడమీ డైరెక్టర్ నెలరోజులుగా మమ్మల్ని ఎంతగానో ప్రోత్సాహించి ఒక్కో పాఠశాల నుండి 50 మంది వరకు విద్యార్థులను రప్పించి ఈ రెండురోజుల గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మొదటి రోజు ఈ కార్యక్రమానికి ఎడి రమణ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎన్నో వసతులు కల్పించి 214 విద్యార్థులకు పోలీసు పట్ల ప్రేమ స్ఫూర్తి పొందే విధంగా ఉందని డైరెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. మొదటి రోజు సందర్శనలో భాగంగా డా.హాంకిన్స్ మ్యూజియం సందర్శించారు. అందులో ఎన్నో విషయాలను పోలీసు అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ సందీప్ శాండిల్య జాయింట్ డైరెక్టర్ డా. నవీన్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ లు డా. జానకి శర్మిల అనసూయ రాఘవరావు, అసిస్టెంట్ డైరెక్టర్ లు రమణ భూపాల్ శ్రీనివాస్ శ్రీదేవి డిఎస్పీలు సతీష్ కుమార్ ఆదూరి శ్రీనివాసరావు శ్రీధర్ రాజ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, అకాడమీ ఇతర పోలీసు అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కూతురు పెళ్లికి ఆర్థిక సాయం



**మోత్కూరు, జూన్ 14 (యదార్థవాది):** మోత్కూర్ ఉన్నత పాఠశాల 2002-03 ఎస్ఎస్ సీ బ్యాచ్ స్నేహితుడు చిర్రబోయిన నరేందర్ మృతి చెందగా అతని కూతురు వివాహానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. ఎస్ఎస్సిబ్యాచ్ స్నేహితులందరూ రూ.17వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం మోత్కూర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో వివాహం జరగక తోటి స్నేహితులు వివాహానికి హాజరై నరేందర్ కూతురు అనూషకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఓర్సు గోపాల్, జిట్ట నరేష్,బండారు వెంకటేష్, బుషిపాక బందయ్య అవిశెట్టి యాదగిరి,కూరెళ్ళ కృష్ణ, బాసాని సంతోష్,అంబటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో బాలాజీ ఆస్పత్రిని కార్పొరేటర్ రజితప రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్లు సత్యనారాయణ, సతీష్, నరసింహ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ దేవి రెడ్డి శ్రీనివాస్ రవీందర్ రావు,రోశయ్య, శివ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

-ఉప్పల్, జూన్ 14 (యదార్థవాది)

## మోత్కూరులో రక్తదాన శిబిరం



**మోత్కూరు, జూన్ 14 (యదార్థవాది):** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మోత్కూరు లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన బిఆర్ఎస్ మునిసిపల్ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కౌన్సిలర్ పురుగుల వెంకన్న,మోత్కూరు శాఖ రెడ్ క్రాస్ అధ్యక్షులు ఓర్సు సత్యనాథ్, గుండు ప్రసాద్, చేకూరి అనిల్,బాలెమ్ల మధు,పోచం కన్నయ్య, దండ్ల కళ్యాణ్,అయాజ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## నాగేష్ కు నివాళులు అర్పించిన మడత

### దహన సంస్కారాలకు సాయంజేసిన వెంకట్ గౌడ్



**ఇల్లందు, జూన్ 14 (యదార్థవాది)** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో గల 19వ వార్డుకు చెందిన ఉప్పరి నాగేష్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ మడత వెంకట్ గౌడ్ నాగేష్ మృతదేహన్ని సందర్శించి నివాళులు అర్పించి అయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం దహన సంస్కారాల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం నాగేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంకట్ గౌడ్ తో పాటు కమల్ కోరి,మునాఫ్,స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.